# PITHAPUR RAJAH'S GOVERNMENT COLLEGE(A),KAKINADA

NAAC Accredited with B++ Grade(3.17CGPA)
Opp.Mc.Laurin High School,Raja Ram Mohan Roy Road,Kakinada-533001,A.P
Email : Kakinada.jkc@gmail.com,Tel : 0884-2379480, Fax : 0884-2379480

## NEWS LETTER- FEBRUARY, 2026

PITHAPUR RAJAH'S GOVERNMENT COLLEGE (AUTONOMOUS)
EXCELSIOR
Enter-Endeavour-Excel
KAKINADA
Estd : 1884

Dr. KANDULA ANJANEYULU
M.A., UGC NET, Ph.D.,
Principal

# PITHAPUR RAJAH'S GOVERNMENT COLLEGE(A), KAKINADA

**Autonomous and NAAC Accredited with B++ Grade(3.17CGPA)**

Opp.Mc.Laurin High School,Raja Ram Mohan Roy Road,Kakinada-533001,A.P

Email : Kakinada.jkc@gmail.com,Tel : 0884-2379480, Fax : 0884-2379480

## NEWS LETTER- FEBRUARY, 2026

Vision :

To contribute its might for holistic and quality human capital formation for modern economy with focus on developing employment opportunity-, enhancing skilling, ecosystem,through integration of technoglogy,research and value system into teaching-learning process.

Mission :

- Designing Student-centric industry oriented curricula
- Promotion of experiential learning
- Facilitating progession to higher education and employment through knowledge and skill development

From the Principal's Desk :

Pithapur Rajah's Government College (A), Kakinada is a prestigious institution with prominent alumni. This Newsletter, highlights student achievements, academic progress, and campus developments. It serves as a platform to connect, inspire, and showcase the vibrant spirit of the college community.

Editorial Board :

Editor-in-Chief : Dr.K.Anjaneyulu, M.A,UGC NET,Ph.D


Committee : 1.Ms.Ch.Vennela,Lecturer in English

2.Dr.M.SomaRaju,Lecturer in English

3. Dr.S.Srinivasa Rao,Lecturer in English

4. Dr.K.Rajamanikyam,Lecturer in English

NIRF -2026 data submitted successfully by the Principal
Dr Kandula Anajaneyulu garu with Team NIRF





Department of Economics has arranged Telecast of Union Budget 2026-27 recorded presentation for Second year Economics and Political Science students on 02-02-2026



Faculty achievements:



HISTORIC MILESTONE : Second Scholar Earns Ph.D. under the guidance of Dr. P. Hari Ram Prasad, Lecturer In charge, Hindi marking the Third Doctorate from Pithapur Rajah's Government College (A) Kakinada. Research Centre






గణపతిరావుకు పీహెచ్‌డీ పట్టాను అందజేస్తున్న ప్రిన్సిపాల్ ఆంజనేయులు

## పీఆర్ అధ్యాపకుడికి హిందీలో పీహెచ్‌డీ

కాకినాడ రూరల్, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): కాకినాడ పీఆర్ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాల అధ్యాపకులు ఎన్‌బీఎన్వీ గణపతిరావు హిందీలో డాక్టర్ ఆఫ్ పిలాసఫీ(పీహెచ్‌డీ)అవార్డును ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం నుంచి పూర్తిచేశారని పీఆర్వో డాక్టర్ జయదేవ్ తెలిపారు. కళాశాల హిందీ విభాగాధిపతి డాక్టర్ పి.హరిరామ్‌ప్రసాద్ ఆధ్వర్య పర్యవేక్షణలో ఓం ప్రకాష్ వాల్మీకి కథలలో దళిత చైతన్యం అనే అంశంపై చేసిన పరిశోధనకు గానూ గణపతిరావుకు పీహెచ్‌డీ లభించిందన్నారు. పీహెచ్‌డీ సాధించిన ఆయనను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కందుల ఆంజనేయులు, వైస్ ప్రిన్సిపాల్ వి.సంజీవ్‌కుమార్, వృక్షశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ జాన్ శామ్యూల్ అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

Release of GCGTA diary by our beloved principal Dr. Kandula Anjaneyulu




INTERNATIONAL SEMINAR : Our college International seminar broacher released by AGO Dr Tulasi madam, zone 4 RJD Dr Sarath Chandra garu , zone 3 RJD Dr Kalavathi garu along with our principal Dr Kandula Anjaneyulu garu yesterday in CCE workshop at GC Rajahmundry



PR Government College Students Win Bronze Medals in Cross Country Running Students of P. R. Government College won bronze medals in the 10-kilometre Cross Country Running competitions organized by Adikavi Nannaya University at the University venue.T. Udayalakshmi (B.Com) and Ch. Ankitha (B.Com) participated in the event and secured bronze medals, thereby earning selection to the University team. On this occasion, the Principal of the college, Dr. Kandula Anjaneyulu Garu congratulated the winners and appreciated their achievement. He expressed his hope that they would represent the University and achieve success in the All India Inter-University Cross Country Running Championships, to be held from 27th February at Mangalore University, Karnataka.



By the direction of District Collector, Kakinada, Today our Red cross volunteers and NCC cadets have visited Maanaviya and Swathi Old age homes under National Action Plan for Senior citizens scheme.






Students life insurance premium was paid. On 16/2/2026.for1347 students




Principal Dr.K.Anjaneyulu Felicitates Student P. Sravya for Taking Part in the Republic Day Parade ,Delhi 2026.








# రిపబ్లిక్ డే పరేడ్‌లో పాల్గొన్న విద్యార్థినికి సత్కారం

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: దిల్లీలో జనవరి 26న జరిగిన భారత గణ తంత్ర(రిపబ్లిక్ డే) వేడుకలో భాగంగా ప్రధాని మోదీ పాల్గొన్న పరేడ్‌లో కాకినాడ పీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన బీఎస్సీ ద్వితీయ సంవత్సరం విద్యార్థి పి. శ్రావ్య పాల్గొన్నారు. కళాశాలకు చెందిన ఎన్‌సీసీ విభాగం నుం ముగ్గురు విద్యార్థులకు శిక్షణకు పంపగా అందులో శ్రావ్య ఒక్కరే ఎంపి యాారు. గురువారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ డా. కె ఆంజనేయులు శ్రావ్యను సత్కరించారు. ఎన్‌సీసీ నేవీ వింగ్ ఏఎన్‌డీ డా పాండురంగారావును అభినందనలతో ముంచెత్తారు. వైస్ ప్రిన్సిపల్ డా సంజీవకుమార్, కేడెట్ కెప్టెన్ గాయత్రి, ఎయిర్‌ఫోర్స్ ఏఎన్‌డీ డా. జయ దేవ్, డా. హరిరామప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

శ్రావ్యను అభినందిస్తున్న ప్రిన్సిపల్ ఆంజనేయులు

National Deworming Day : 17.02.2026




Distributing De-worming tables to the I year students:



IKS INTERNATIONAL SEMINAR broacher Released by Honourable Commissioner of Collegiate Education Dr Narayan Bharat Gupta IAS garu ,Joint Director Dr C Krishna garu AGO Dr Tulasi madam garu and our college team



Pithapur Rajah's Government College (Autonomous), Kakinada Secures Team Championship with 7 Medals at the Inter-Collegiate Best Physique (Bodybuilding) Championship Held at Adikavi Nannaya University, Rajamahendravaram

At the Inter-Collegiate Best Physique Championship held yesterday at Adikavi Nannaya University Rajamahendravaram.Students from our college participated and achieved outstanding success by winning 7 medals and securing the Team Championship title.




# దేహదారుఢ్య పోటీల్లో ప్రతిభ



విజేతలను అభినందిస్తున్న కళాశాల ప్రిన్సిపల్ ఆంజనేయులు తదితరులు

మసీదు సెంటర్, న్యూస్ టుడే: ఆదికవి నన్నయ్య యూనివర్శిటీలో జరిగిన అంతర కళాశాలల దేహదారుఢ్య పోటీల్లో కాకినాడ పీఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు 7 పతకాలు గెలుచుకోవడంతో పాటు, టీం ఛాంపియన్‌షిప్ సాధించారని కళాశాల ప్రిన్సిపల్ డా. కందుల ఆంజనేయులు తెలిపారు. బుధవారం పతకాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఆయన మాట్లాడుతూ వి. సూర్యప్రకాష్(బంగారు), పీవీ చాముండేశ్వర్(బంగారు), దుర్గాప్రసాద్(కాంస్య), డి. అరుణకుమార్(కాంస్య), బి. సాయి ప్రసాంత్(రజత), కె. పవన్‌కుమార్(బంగారు), బి. మహేష్(రజత) పతకాలు సాధించారని చెప్పారు. వీరు త్వరలో అంతర వర్సిటీ పోటీల్లో పాల్గొంటారన్నారు. పీడీలు డా. వర్మ, డా. రమణ, దుర్గారావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.




Our College Students Emerge as Chess Champions The Inter-Collegiate Chess Tournament conducted by Adikavi Nannaya University was recently held at Aditya Degree College, Kakinada. In this prestigious tournament, our college students participated with great enthusiasm and emerged as University Champions. The Principal of our college, Sri Kandula Anjaneyulu, congratulated the winners and appreciated their outstanding performance.




International Mathrubhasha Dinosthavam





పి ఆర్ కళాశాలలో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం ఘనంగా నిర్వహించారు అని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కందుల ఆంజనేయులు గారు తెలియజేశారు 1952 లో బంగ్లాదేశ్ లో మాతృభాష పరిరక్షణ కోసం జరిగిన ఉద్యమంలో అశువులు బాసిన అమర వీరుల త్యాగాలను దృష్టిలో ఉంచుకొని UNO ఆదేశాల మేరకు ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 21 న అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం జరుపుకుంటున్నాం అని అన్నారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జంగారెడ్డిగూడెం ప్రభుత్వ కళాశాల తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ జి వేంకట లాల్ మాట్లాడుతూ నూతన విద్యావిధానం-2020 మాతృభాష పరిరక్షణ కోసం తగు సూచనలు చేశారు అని ఉన్నత విద్యా రంగంలో వాటి అమలు గురించి కృషి చేయాలని సూచించారు విద్యార్థులు ఆయా రంగాల్లో రాణించాలంటే మాతృభాషలో పరిజ్ఞానం ఉండాలని పేర్కొన్నారు .ఈ కార్యక్రమం సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన మరియు సాంస్కృతిక పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందించాం అని హిందీ మరియు తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరి రాం ప్రసాద్ అన్నారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సంజీవకుమార్ అధ్యాపకులు డాక్టర్ ఆశీర్వాదం డాక్టరు జాన్ సామ్యూల్ డాక్టర్ రాజ మాణిక్యం అరుణ , భవాని శ్రీ దేవి మరియు విద్యార్థులు పాల్గొన్నారు




**సాక్షి**

# భాషా ప్రావీణ్యంతో ఉన్నత స్థాయి

**బాలాజీచెరువు (కాకినాడ సిటీ):** భాష ప్రావీణ్యంతో విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని పీఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కందుల ఆంజనేయులు పేర్కొన్నారు. పీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు, హిందీ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ ఆధునిక సాంకేతికత మాతృభాషల వికాసానికి దోహదం చేస్తున్నామన్నారు. సాంకేతిక వికాసంతో భాష, సాహిత్యాలు ప్రజలందరికీ చేరువవుతున్నాయన్నారు. భాష నైపుణ్యాలు, కమ్యూనికేషన్స్ స్కిల్స్ ద్వారా వృత్తి, ఉద్యోగ రంగాల్లో రాణించవచ్చన్నారు. నేటి పోటీ ప్రపంచంలో మాతృభాషతో పాటు ఆంగ్లం నేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం ప్రభుత్వ కళాశాల తెలుగుశాఖ అధ్యక్షుడు జి.వెంకటలాల్, వైస్ ప్రిన్సిపాల్ సంజీవ్‌కుమార్, జాన్‌శ్యాముల్, అరుణ, భవానీ, శ్రీదేవి పాల్గొన్నారు.

**మాతృభాషను మరువరాదు**




**సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ కందుల ఆంజనేయులు**

శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. వైస్ ప్రిన్సిపల్ ఎం.సువర్చల మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రాథమిక విద్యాబోధన మాతృభాషలోనే జరగాలని సూచించిందన్నారు. కళాశాల ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ వి.వసంతలక్ష్మి మాట్లాడుతూ మాతృభాషలోనే భావవ్యక్తీకరణ చక్కగా చేయగలమని విద్యార్థులకు వివరించారు. తెలుగు శాఖ అధ్యక్షుడు డి.కృష్ణ గాయత్రి మాట్లాడుతూ భాషా వైవిధ్యం, బహుభాషల్లో విద్యా అధ్యయనం

Digital beautification :-







## డిగ్రీ అధ్యాపకులకు ఏఐపై శిక్షణ

ఈనాడు, అమరావతి: ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో రెగ్యులర్, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానాల్లో పనిచేస్తున్న అధ్యాపకులకు కృత్రిమ మేధ(ఏఐ) అప్లికేషన్లపై ప్రభుత్వం శిక్షణ ఇవ్వనుంది. ఈ నెల 23 నుంచి మార్చి 13 వరకు రోజూ మధ్యాహ్నం 3 నుంచి 5 గంటల వరకు ఆన్‌లైన్ ద్వారా శిక్షణ అందించనుంది. 2025-26 విద్యాసంవత్సరం రెండో సెమిస్టర్ నుంచి ఏఐని నైపుణ్యాభివృద్ధి కోర్సుగా ప్రవేశపెట్టిన నేపథ్యంలో ఈ మేరకు నిర్ణయించింది.



Special Item For Our Best physique Students :-



# కండలు పెంచి.. పతకాలు తెచ్చి

## దేహదారుఢ్య పోటీల్లో సత్తా

న్యూస్‌టుడే, మసీదు సెంటర్(కాకినాడ)

దేహదారుఢ్య పోటీల్లో కాకినాడ పీఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరుస్తూ పతకాలు సాధిస్తున్నారు. పేదరికం ప్రతిభకు అడ్డుకాదని నిరూపిస్తున్నారు. కసరత్తులు చేస్తూ తమ దేహాన్ని మలుచుకుంటూ కండల వీరులుగా మారారు. అనేక పోటీల్లో పాల్గొని పతకాలు సాధిస్తున్నారు. ఇటీవల నన్నయ్య విశ్వవిద్యాలయంలో జరిగిన పోటీల్లో కాకినాడ పీఆర్ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు బెస్ట్ ఫిజిక్ మెన్ టీమ్ చాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకున్నారు. పలువురు వర్సిటీ జట్టుకు ఎంపికయ్యారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధిస్తామని వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

**రోజూ 8 గంటల సాధన**

డిగ్రీ మొదటి ఏడాది చదువుతున్నా. దేహదారుఢ్యంపై చిన్నతనం నుంచి మక్కువ. గత ఐదేళ్ల నుంచి బాడీ బిల్డింగ్ చేస్తున్నా. గతేడాది నన్నయ్య విశ్వవిద్యాలయంలో అంతర్ కళాశాలల పోటీల్లో రజత పతకం సాధించా. పలు పోటీల్లోనూ సత్తా చాటాను. జిమ్‌లో ప్రతి రోజు ఉదయం సాయంత్రం కలిపి 8 గంటలు సాధన చేస్తా. చికెన్, చేప, చపాతి, కాయగూరలు, గుడ్లు వంటి పోషకాహారం తీసుకుంటా. మాది వ్యవసాయ కుటుంబం. ఖాళీ సమయంలో ఎలక్ట్రికల్ పని చేస్తా. వచ్చిన డబ్బులను పోషకాహారానికి వినియోగించుకుంటాను. ఆలిండియా యూనివర్సిటీ స్థాయి పతకం సాధించడంతో పాటు, రైల్వేలో ఉద్యోగం సాధించాలనేది నా లక్ష్యం.

- సాయిప్రశాంత్, కాండ్రకోట

**నాన్న ప్రోత్సాహంతో..**

బీఏ మొదటి ఏడాది చదువుతున్నా. మాది రాజమహేంద్రవరం. నాన్న రాజగోపాల్ తాపీ మేస్త్రి. ఆయన ప్రోత్సాహంతో గత 8 ఏళ్ల నుంచి బాడీ బిల్డింగ్‌లో శిక్షణ తీసుకుంటున్నా. ప్రతిరోజూ మూడుగంటల పాటు జిమ్‌లో కసరత్తులు చేస్తా. చికెన్, గుడ్లు, ఓట్స్, ప్రొటీన్ షేక్ వంటి పోషకాహారం తీసుకుంటా. గతేడాది అంతర్ కళాశాలల దేహదారుఢ్య పోటీల్లో పాల్గొని బంగారు పతకం సాధించా. కేరళలో జరిగిన పోటీల్లో పాల్గొన్నా. వచ్చే నెలలో విశాఖలో జరిగే ఆల్‌ఇండియా పోటీలకు ఎంపికయ్యా. క్రీడాకోటాలో ఉద్యోగం సాధించడంతో పాటు నాన్న కోరిక మేరకు జాతీయస్థాయి పతకం సాధించడానికి కృషి చేస్తున్నా.

- వెంకటసూర్య ప్రకాష్, రాజమహేంద్రవరం

**నాలుగేళ్ల నుంచి శిక్షణ**

మాది కాకినాడ. మధ్యతరగతి కుటుంబం. గత నాలుగేళ్ల నుంచి బాడీ బిల్డింగ్ చేస్తున్నా. ప్రతిరోజూ ఆరు గంటల పాటు జిమ్‌లో కసరత్తులు చేస్తా. చికెన్, గుడ్లు, ఓట్స్, ప్రొటీన్, పాలకూర తీసుకుంటా. ఖాళీ సమయంలో ఓ డెలివరీ సంస్థలో పనిచేస్తా. అమ్మ కూడా సహాయం చేస్తుంది. గతంలో నన్నయ్య విశ్వవిద్యాలయం పరిధిలో జరిగిన అంతర్ కళాశాలల పోటీల్లో రెండు బంగారు పతకాలు సాధించా. రెండుసార్లు ఆల్‌ఇండియా పోటీల్లో పాల్గొన్నా. దాతలు సహకారం అందిస్తే మరింత ప్రతిభ కనబరిచి పతకాలు సాధించి దేశానికి పేరుప్రఖ్యాతలు తీసుకొస్తా. ఆర్మీలో చేరాలనేది నా ధ్యేయం.

- విజయ్ చాముండేశ్వర్, కాకినాడ



## దేహదారుఢ్య పోటీల్లో సత్తా

# కసరత్తులు చేసి.. కండలు పెంచి

న్యూస్‌టుడే, మసీదుసెంటర్(కాకినాడ)

దేహదారుఢ్య పోటీల్లో పేదింటి బిడ్డలు సత్తాచాటుతున్నారు. ఆర్థిక సమస్యలు ప్రతిభకు అడ్డుకాదని నిరూపిస్తున్నారు. కసరత్తులతో కండల వీరులుగా మారారు. పలు పోటీల్లో పాల్గొని పతకాలు సాధిస్తున్నారు. ఇటీవల నన్నయ విశ్వవిద్యాలయంలో జరిగిన పోటీల్లో మరోసారి మెరిశారు..

### నాలుగేళ్ల నుంచి శిక్షణ

మాది కాకినాడ. నాలుగేళ్ల నుంచి బాడీ బిల్డింగ్ చేస్తున్నా. రోజూ ఆరు గంటలు జిమ్‌లో కసరత్తులు చేస్తా. చికెన్, గుడ్లు, ఓట్స్, ప్రొటీన్, పాలకూర తీసుకుంటా. ఖాళీ సమయంలో ఓ డెలివరీ సంస్థలో పనిచేస్తా. అమ్మ కూడా సహాయం చేస్తుంది. నన్నయ విశ్వవిద్యాలయం పరిధిలో జరిగిన అంతర్ కళాశాలల పోటీల్లో రెండు బంగారు పతకాలు సాధించా. రెండుసార్లు ఆల్ ఇండియా పోటీల్లో పాల్గొన్నా. దాతలు సహకారం అందిస్తే దేశానికి పేరుప్రఖ్యాతలు తీసుకొస్తా. ఆర్మీలో చేరాలనేది నా ధ్యేయం. **- విజయ్ చాముండేశ్వర్, కాకినాడ**

### నాన్న ప్రోత్సాహంతో..

బీఏ మొదటి ఏడాది చదువుతున్నా. మాది రాజమహేంద్రవరం. నాన్న రాజగోపాల్ తాపీ మేస్త్రి. ఆయన ప్రోత్సాహంతో 8 ఏళ్ల నుంచి శిక్షణ తీసుకుంటున్నా. రోజూ మూడుగంటల పాటు జిమ్‌లో కసరత్తులు చేస్తా. చికెన్, గుడ్లు, ఓట్స్, ప్రొటీన్ షేక్ వంటి పోషకాహారం తీసుకుంటా. గతేడాది అంతర్ కళాశాలల దేహదారుఢ్య పోటీల్లో పాల్గొని బంగారు పతకం సాధించా. వచ్చే నెలలో విశాఖలో జరిగే ఆల్‌ఇండియా పోటీలకు ఎంపికయ్యా. క్రీడాకోటాలో ఉద్యోగం సాధించడం, జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చుకోవడమే లక్ష్యం.

**- వెంకటసూర్య ప్రకాష్, రాజమహేంద్రవరం**





Skill Enhancement Course on Glass Painting




Skill Enhancement Course on Glass Painting




Execution of Memorandum of Understanding with Department of Physics Government College A, Rajamahendravaram Observing various laboratories in Department of Physics Government College A, Rajamhendravaram





Visit Physics Antics Lab, GC, RJY



Visit Physics Antics Lab, GC, RJY



Releasing of our Principal sir Book a journey from Known to unknown:-




EXCELSIOR
PITHAPUR RAJAH'S GOVT


Samsung Galaxy A16 5G


DISTINCTIVE FEATURES
GPS Map Camera
Kakinada, Andhra Pradesh, India
X65j+32c, Raja Rammohan Roy Road, Near Government General Hospital, Rama Rao Peta, Kakinada, Andhra Pradesh 533001, India
Lat 16.95784° Long 82.230109°
Thursday, 26/02/2026 04:46 PM GMT +05:30
Google









Cultural Activity in the International Seminar 2026.




ABN ఆంధ్రజ్యోతి

‘పీఆర్’లో భారతీయ జ్ఞానవ్యవస్థల విభిన్న కోణాలపై..

# అంతర్జాతీయస్థాయి సదస్సు ప్రారంభం



» విలువలతో కూడిన జ్ఞానం అవసరం

» సదస్సులో ప్రిన్సిపాల్ డాక్టర్ కందుల ఆంజనేయులు

సాక్షి

రద్దీ ఉంటుంది. వేల వాహనాలతో పాటు, పాదచా

# విలువలతో కూడిన జ్ఞానం అవసరం



సదస్సు సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్ ఆంజనేయులు, అతిథులు

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): ప్రతి ఒక్కరికీ విలువలతో కూడిన జ్ఞానం అవసరమని పీఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కందుల ఆంజనేయులు అన్నారు. ఆ కళాశాలలో రెండు రోజుల పాటు నిర్వహించే అంతర్జాతీయ సదస్సును గురువారం ప్రారంభమైంది. భారతీయ జ్ఞాన వ్యవస్థల విభిన్న కోణాలు అనే అంశంపై ఈ కార్యక్రమం జరుగుతుంది. జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆంజనేయులు మాట్లాడుతూ భారతీయ జ్ఞాన వ్యవస్థలు ఎప్పుడూ విజ్ఞానాన్ని నైతికతతో కలిపి చూశాయన్నారు. ఆధునిక కాలంలో మానసిక ఆరోగ్యానికి యోగా, ధ్యానం ఎంతో అవసరమన్నారు. సదస్సు కన్వీనర్ డాక్టర్ పసుపులేటి హరిరామ ప్రసాద్ మాట్లాడుతూ భారతదేశంలో గొప్ప జ్ఞానం సంపద ఉన్నప్పటికీ అనేక సందర్భాల్లో బయట ప్రపంచాన్ని చూసి పరిష్కారాలు వెతికిందన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ సర్రాజు మాట్లాడుతూ వేదాలు, ఉపనిషత్తులు, పురాణాలు, కావ్యాలు, చతుర్విధ పురుషార్థాలు వంటి భారతీయ జ్ఞాన సంప్రదాయాలను వివరించారు. అనంతరం సదస్సు సావనీర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సంజీవ్ కుమార్, బోటనీ హెడ్ జాన్ శామ్యూల్, జయదేవ్ పాల్గొన్నారు.

27/02/2026 | Kakinada City/Rural | Page : 9
Source : https://epaper.sakshi.com/

Source : https://epaper.prabhanews.com

### కాకినాడ పి.ఆర్. ప్రభుత్వ కళాశాలలో ఘనంగా ప్రారంభమైన

# అంతర్జాతీయ సెమినార్

**కాకినాడ ఎడ్యుకేషన్ స్మరణ న్యూస్:** స్థానిక పిఠాపూర్ రాజా (పి.ఆర్.) ప్రభుత్వ కళాశాలలో ::డైమెన్షన్స్ ఆఫ్ ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్:: అనే అంశంపై రెండు రోజుల అంతర్జాతీయ



సెమినార్ గురువారం అత్యంత ఘనంగా ప్రారంభమైంది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో స్వదేశీ, విదేశీ ప్రతినిధులు మరియు విద్యావేత్తలు పాల్గొన్నారు. ఈ సదస్సుకు జర్మనీ నుండి శ్రీగణేష్, చైనా నుండి వివేకమణి త్రిపాటి, మోలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ నుండి డాక్టర్ జి.వి. రత్నాకర్, డాక్టర్ శేష బాబు మరియు ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ ఆర్. సర్ రాజు విచ్చేశారు.

**పుస్తకావిష్కరణ:** అతిథుల చేతుల మీదుగా సెమినార్ ప్రొసీడింగ్స్ కాపీ (పుస్తకం) ఆవిష్కరించబడింది.

**ప్రిన్సిపాల్ ప్రసంగం:** డాక్టర్ కె. ఆంజనేయులు మాట్లాడుతూ.. ఎనిమిది విభాగాలు సమన్వయంతో ఈ సెమినార్ నిర్వహించడం హర్షణీయమని పేర్కొన్నారు. టెక్నాలజీ, ఎథిక్స్, మానసిక ప్రశాంతత మరియు ప్రకృతి-జీవ వైవిధ్యం మధ్య ఉన్న సంబంధాన్ని ఆయన వివరించారు.

**భారతీయ జ్ఞాన సంపద:** ప్రొఫెసర్ సర్ రాజు గారు మాట్లాడుతూ.. ప్రాచీన భారతీయ శాస్త్రలైన ధాతు విజ్ఞానం, రసాయన శాస్త్రం, ఆయుర్వేదం మరియు ఖగోళ శాస్త్రలకు, ఆధునిక సమాజ శాస్త్రనికి ఉన్న విడదీయలేని సంబంధాన్ని విశ్లేషించారు. పరిశోధనల ఆవశ్యకత: సెమినార్ సంచాలకులు, ఐక్యూఏసీ కో-ఆర్డినేటర్ మరియు హిందీ విభాగాధిపతి డాక్టర్ హరిరామ్ ప్రసాద్ మాట్లాడుతూ.. పరిశోధనలు కేవలం పత్రాలకే పరిమితం కాకుండా సమాజానికి ఉపయోగపడేలా, జ్ఞానాధారితంగా ఉండాలని ఆకాంక్షించారు.

**పాల్గొన్న ప్రముఖులు:** ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సంజీవకుమార్, ప్రొఫెసర్ ఇలా రవి, డాక్టర్ రాజశేఖర్, బౌద్ధ భిక్షువు రాజ దమ్మ, వివిధ కళాశాలల అధ్యాపకులు, పరిశోధకులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. ఎనిమిది విభాగాల సమన్వయంతో జరుగుతున్న ఈ సెమినార్ రెండో రోజు కూడా కొనసాగనుంది.

ఆంధ్రప్రభ

# ప్రకృతి-పురుషుల సమతుల్యత అవసరం

## పిఆర్ డిగ్రీ కాలేజీలో అంతర్జాతీయ సదస్సు ప్రారంభం



**కాకినాడ రూరల్, ఆంధ్రప్రభ :** సాంఖ్య తత్వం ప్రకారం ప్రకృతి - పురుషుల సమతుల్యత అవసరమని కళాశాల ప్రిన్సిపల్ కందుల ఆంజనేయులు హెచ్చరించారు. పి.ఆర్. ప్రభుత్వ కళాశాల, కాకినాడలో రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు భారతీయ జ్ఞాన వ్యవస్థల విభిన్న కోణాలు అనే అంశంపై మేధావులు మాట్లాడారు.

విలువలతో కూడిన జ్ఞానం అవసరం : కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కందుల ఆంజనేయులు మాట్లాడుతూ భారతీయ జ్ఞాన వ్యవస్థలు ఎప్పుడూ విజ్ఞానాన్ని నైతికతతో కలిపి చూశాయని తెలిపారు. అథర్వవేదంలో సాంకేతిక విజ్ఞానం గురించిన సూచనలు ఉన్నప్పటికీ, నైతిక విలువలు లేకుండా ఉన్న సాంకేతికత పర్యావరణ, సామాజిక సంక్షోభాలకు దారితీస్తుందని హెచ్చరించారు. ఆధునిక కాలంలో మానసిక ఆరోగ్యానికి యోగా, ధ్యానం ఎంతో అవసరమని పేర్కొన్నారు. యంత్రాలకు సమాచారం ప్రాసెస్ చేసే సామర్థ్యం ఉన్నా, విలువలు లేవని, విలువలు లేని సమాజం నిలవదని చెప్పారు.

న్యాయశాస్త్రం వంటి భారతీయ తర్క పద్ధతులను ఆధునిక శాస్త్రం, సాంకేతికతలో అనుసంధానం చేయాలని సూచించారు. భారతీయ సంస్కృతి ఎప్పుడూ అడిగిన ప్రధాన ప్రశ్న జీవిత లక్ష్యం ఏమిటి? దీనికి సమాధానం ఇచ్చే ప్రయత్నమే భారతీయ జ్ఞాన వ్యవస్థలు అని చెప్పారు.

స్వదేశీ జ్ఞానంపై దృష్టి : సదస్సు కన్వీనర్ డా. హరిరామ్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి, ప్రతి సమాజానికి తమ స్వభావం (స్వాభావిక లక్షణం) ఉంటుందని చెప్పారు. భారతదేశం గొప్ప జ్ఞాన సంపద ఉన్నప్పటికీ, అనేక సందర్భాలలో బయటి ప్రపంచాన్ని చూసి పరిష్కారాలు వెతికిందని అన్నారు. నూతన విద్యా విధానం (నెప్ 2020) స్వదేశీ జ్ఞానంపై మళ్లీ దృష్టి పెట్టే అవకాశం కల్పించిందని చెప్పారు. ప్రాంతీయ భాషల్లో విద్యను అందించడం, స్వదేశీ పరిశోధనలను ప్రోత్సహించడం అవసరమని పేర్కొన్నారు.

భారతీయ మేధో వారసత్వ పునరుద్ధరణ : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ స్వరాజు వేదాలు, ఉపనిషత్తులు, పురాణాలు, కావ్యాలు, చతుర్విధ పురుషార్థాలు వంటి భారతీయ జ్ఞాన సంప్రదాయాలను వివరించారు. బ్రిటిష్ పాలనలో భారతీయులు తమ జ్ఞాన వారసత్వాన్ని మరిచిపోయారని, ఇప్పుడు దానిని తిరిగి గుర్తించాల్సిన అవసరం ఉందని చెప్పారు. నలందా, తక్షశిల వంటి విశ్వవిద్యాలయాలు, గణితం, ఖగోళశాస్త్రం, ఆయుర్వేదం, ధాతు విజ్ఞానం వంటి రంగాలలో భారతదేశం చేసిన కృషిని గుర్తుచేశారు. భారతీయ జ్ఞాన వ్యవస్థలు సమాజ సమరసత, పర్యావరణ సంరక్షణ, కుటుంబ విలువలు, సర్వమానవ సంక్షేమాన్ని ప్రోత్సహిస్తాయని తెలిపారు.

స్వదేశీ జ్ఞానం, డీకాలనైజేషన్ అవసరం : సదస్సులో భారతీయ జ్ఞాన వ్యవస్థలు కేవలం సంస్కృత గ్రంథాలకు మాత్రమే పరిమితం కావని, ఆదివాసీ, గ్రామీణ సంప్రదాయాల జ్ఞానం కూడా ఇందులో భాగమని చెప్పారు. వలస పాలన మన భాషలను, సంస్కృతిని ప్రభావితం చేసిందని, మళ్లీ మన ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు.

డేటా జ్ఞానం విజ్ఞానం : సభలో పలువురు వక్తలు డేటా, జ్ఞానం, విజ్ఞానం మధ్య తేడాను వివరించారు. భారతీయ తత్వం ప్రకారం జ్ఞానం, విజ్ఞానం, జీవన దర్శనం మూడు కలిసినప్పుడే సంపూర్ణ విద్య అవుతుంది. భారతీయ జ్ఞానం ప్రజలకు అందుబాటులో ఉండాలంటే ప్రాంతీయ భాషల్లో బోధన అవసరమని అన్నారు.

ప్రపంచ సమస్యలకు భారతీయ జ్ఞాన పరిష్కారాలు : ఈ ప్రారంభ సభలో భారతీయ జ్ఞాన వ్యవస్థలు పాత జ్ఞాపకాలు మాత్రమే కాకుండా, ఆధునిక సమస్యలకు పరిష్కారాలు అందించగలవని పేర్కొన్నారు. పర్యావరణ సంక్షోభం, మానసిక ఒత్తిడి, సామాజిక విభేదాలు వంటి సమస్యలకు యోగా, ఆయుర్వేదం, విలువల ఆధారిత విద్య వంటి అంశాలు సహాయపడతాయని చెప్పారు. భారతీయ జ్ఞానాన్ని ఆధునిక శాస్త్రం, సాంకేతికతతో కలిపి మానవాళి శ్రేయస్సు కోసం ఉపయోగించుకోవాలని సభలో ప్రతిపాదించారు.

27/02/2026 | East Godavari | Page : 14
Source : https://epaper.prabhanews.com

University KHO-KHO MEN Championship






University KHO-KHO MEN Championship




University KHO-KHO MEN Championship




ప్రారంభ కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ డాక్టర్ ఆంజనేయులు

# యూనివర్సిటీ స్థాయి ఖోఖో పోటీలు ప్రారంభం

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఖోఖో పురుష విభాగ పోటీలు శుక్రవారం పీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రారంభమయ్యాయి. ప్రిన్సిపల్ డా. కె. ఆంజనేయులు హాజరై మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. పోటీలకు యూనివర్సిటీ పరిధిలోని 12 కళాశాలల నుంచి 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా. సంజీవ కుమార్, డా. చక్రవర్తి, పీడీలు డా. వర్మ, డా. రమణ, దుర్గారావు పాల్గొన్నారు. ఎంపిక కమిటీ సభ్యులుగా ఎ. ధర్మేంద్ర, కె. పట్టాభిరామ్, వర్సిటీ పరిశీలకులుగా ఎంవీఎస్ఎన్ మూర్తి వ్యవహరిస్తున్నారు.

# 'పీఆర్'లో ముగిసిన అంతర్జాతీయ స్థాయి సదస్సు

కాకినాడ రూరల్, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): కాకినాడ పీఆర్ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాల్లో రెండు రోజుల పాటు భారతీయ జ్ఞానవ్యవస్థల విభిన్న కోణాలపై నిర్వహించిన అంతర్జాతీయ స్థాయి సదస్సు శుక్రవారం ముగిసినట్టు కన్వీనర్ డాక్టర్ పసుపులేటి హరిరామ్ ప్రసాద్ తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కందుల ఆంజనేయులు మాట్లాడుతూ ప్రపంచంలోని నలుమూలల నుంచి పరిశోధక విద్యార్థులు ఆఫ్‌లైన్, ఆన్‌లైన్‌లో పరిశోధనా పత్రాలను సమర్పించారని వాటన్నింటినీ పుస్తకరూపంలో ప్రచురించామన్నారు. అతిథులు టిబెట్‌కు చెందిన రాజా దమ్మ, బంగ్లాదేశ్‌కు చెందిన చౌంపనాయుడు, చైనాకు చెందిన వివేకమణి త్రిపాఠి, నేపాల్‌కు చెందిన నిర్మల్ మణి, జర్మనీకి చెందిన టి.గణేష్‌శ్రీ, నైజీరియాకు చెందిన అలెగ్జాండర్ క్యూర్, రోజీ, గౌతమ్‌లు భారతీయ జ్ఞాన పరంపరకు, దేశంలోని శాస్త్రసాంకేతికతకు గల సంబంధాన్ని వివరించారు. కార్యక్రమంలో ఆచార్యులు



టిబెట్‌కు చెందిన రాజా దమ్మను సత్కరిస్తున్న ప్రిన్సిపాల్ ఆంజనేయులు, అతిథులు

జీవీ రత్నాకర్, డి.శేషుబాబు, శుభాని, వెంకటేశ్వరరావు, వెన్నెల, జాన్ శ్యామ్యూల్, జయదేవ్, హరికిషన్, బుజ్జి, మల్లిఖార్జున నాయక్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




Celebration of Sir CV Raman's Raman effect on 28-02-2026

Prize Distribution to students in the National Science Day on 28-02-2026

